**కామెడీ కథ**

# చిట్కాల చిట్టిరాజు

ఒక జూనియర్ కాలేజీలో లాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చిట్టిరాజుకి చిట్కాలంటే మహా ఇష్టం. వారపత్రికలన్నీ కొంటాడు. అందులోని చిట్కాలన్నీ నిత్య జీవితంలో ఉపయోగిస్తే సుఖంగా, శాంతిగా, ఆరోగ్యంగా, ఆనందంగా గడపవచ్చున్నది అతని అభిప్రాయం. అందుకే ఆయా పత్రికలలో సేకరించిన చిట్కాలన్నీ బైండ్ చేయించి ఉంచుతాడు. అవకాశం దొరికినప్పుడల్లా అవన్నీ తిరగేస్తూ సలహాలిస్తుంటాడు.

ఫలానా విషయం అన్న సమస్య లేదు. చదువు విషయంలో పిల్లలకు, ఇంటి పనుల్లో వంట పనుల్లో ఆడవాళ్ళకు, బజారు పనుల్లో మగాళ్ళకు కూడా చిట్కాలు చెప్తాడు. వెనక అతన్ని 'పిచ్చి రాజు' అంటారు.

లేటు వయసులో లేకలేక పుట్టిన చిట్టిరాజు అందరి చేత తింగరి వెధవ అనిపించుకోవడం తల్లి సావిత్రమ్మకి కష్టంగానూ, చిరాకుగానూ ఉన్నా చేసేదేంలేక ఈ చిట్కాల కొడుకుని ఎలా దారిలోకి తేవాలా అని ఆలోచించింది. దానికి అదే చిట్కా, అవును. పెళ్ళి చేస్తే తనకి బాధ తగ్గుతుంది. కోడలే దారిలో పెడుతుంది అనుకుంది.

ఆరోజు మధ్యాహ్నం భోజనానికి వచ్చిన చిట్టి ఎడమబుగ్గ పెళ్ళి వారింట్లో పొంగడంలా ఉండటం చూసి ''ఏరా చిట్టీ బుగ్గ అలా పొంగడంలా పొంగిందేమిరా!'' అంది ఆదుర్దాగా.

కుడిచేత్తో బుగ్గ తడుముకొని ''దాని పొగరు అణగడానికో చిట్కా చూడు అమ్మా''

''దేని పొగరురా!''

''అదే..ఉందిలే..సీనియర్ ఇంటరులో ఓ పిల్ల. ఈమధ్య మరీ...పాపం లావుగా అయ్యింది కదాని లాబ్‌కొచ్చినప్పుడు చిట్కా చెప్పొచ్చుకదాని- 'చూడు బేబీ..రోజూ నాలుగు కిలోమీటర్లు నడువమ్మా. స్కూటర్ మీద రాబోకు తల్లీ. నడిస్తే ఇంకా స్మార్ట్‌గా ఉంటావు పాపం' అన్నాను. అంతేనమ్మా..అదే తప్పా అమ్మా! నాలుగయిదేళ్ళు నేను పెద్దవాడినేగా..చిన్నంతరం..పెద్దంతరం లేకుండా కుడిచేత్తో ఎడమ బుగ్గమీద ఫెడీల్‌మని కొట్టేసింది. పాపం మూర్ఖురాలు. ఇంత మంచి చిట్కా చెప్తే బుగ్గ పొంగడం చేసేసిందే. వా.. అమ్మా'' అని ఏడుపుమొహం పెట్టాడు.

''సర్లే సంబడం. వెధవని వెధవా..ముదనష్టపు వెధవా..ముక్కోణపు వెధవా ఆ పిల్ల ఎలా పోతే నీకేంరా'' అని వాపోయింది సావిత్రమ్మ.

★★★

ఊళ్ళోనే ఉన్న దూరపు బంధువులు వాళ్ళ పాప పుట్టిన రోజుకి పిల్చారు. ఆదివారం కావడంతో తల్లీకొడుకులిద్దరూ వెళ్ళారు. వెళ్ళే ముందు ''అక్కడ చిట్కాలు చెప్పకు భడవా'' అని హెచ్చరించింది తల్లి.

బంధువులంతా అతని స్వభావం తెల్సి ఉండడంతో 'చిట్కాల చిట్టి బావా' అంటూ పిల్లలు చుట్టూ చేరారు. తల్లి హెచ్చరికతో నోరు విప్పలేదు.

భోజనాల దగ్గర మాత్రం ఊర్కోలేకపోయాడు. ఉడికీఉడకని పప్పు పులుసు చూసి ''ఒక్తా రెండు చెంచాల నూనెవేస్తే పప్పుమెత్తబడదూ! అది తెలియదా!'' అన్నాడు. ఆమె నవ్వేసింది ఏమనలేక. ముద్దలా ఉన్న అన్నం చూసి ''అన్నం పొడిగా ఉండాలంటే..'' అనబోయి గుర్రుమని చూసే తల్లిని చూసి టక్కున ఆపేశాడు. ఇతని సంగతి తెలియని ఒకరిద్దరు వింతగా చూశారు.

భోజనాలయ్యాక బంధువులతో చిట్టిరాజుకి ఏదైనా పెళ్ళి సంబంధం చూడాల్సిందిగా అందరికీ చెప్పింది సావిత్రమ్మ. సరేనని ఓ దగ్గర బంధువు మూడు సంబంధాలు చూశాడు. ఒకటి వాళ్ళకి నచ్చలేదు. రెండు చిట్టిరాజుకే నచ్చలేదు.

''హమ్మో సావిత్రమ్మ..! బంగారంలాంటి పిల్లలకి పేర్లు పెట్టి, హమ్మో, ఏవేవో మతిలేని వెర్రి పనులు పేలుతున్నాడు. ఓసారి మెంటల్ హాస్పిటల్‌లో చూపించమ్మా..!'' అన్నాడు దీనాతీదీనంగా.

''నా మొహం చూసి మరో సంబంధం చూడు నాయనా. పెళ్ళయితే పిచ్చి కుదురుద్దట కదా'' అంది బ్రతిమాలుతూ. అతను మెత్తబడి ''సరేనమ్మా సావిత్రమ్మా! నువ్ అడుగుతున్నావని, మీ ఆయన బతికున్నప్పటి అనుబంధం గురించీన్నీ, ఆఖరు ప్రయత్నం సుమీ'' అంటూ వెళ్ళిపోయాడు.

''ఈసారైనా కుదుర్చు వెంకన్న తండ్రీ నీకు తలనీలాలు కాదు చెవులకవలాలు ఇస్తా'' అని మొక్కుకుంది.

★★★

విశాలమైన ఆ హాల్లోకాలుమీద కాలేసుకుని కూర్చొని విలాసంగా ఊపుతూ గది కర్టెన్ కిందుగా, ఆత్రంగా చూస్తూ కూర్చున్నాడు. అమ్మాయి పాదాల సవ్వడికై..ఇంతలో గజగమనంలాంటి నడకతో కర్టెన్ చాటు పాదాలను చూసి ఎక్సైట్ అయ్యాడు చిట్టిరాజు. ఆ పాదాలకున్న సన్నని జలతారు పట్టీలు పూర్తిగా మనిషిని చూసి 'కెవ్'మని కేక వెయ్యబోయి ఎగిరి గంతేశాడు చిట్టి. ఎప్పుడో మూడోతరగతిలో చదివిన సైన్సు పాఠం గుర్తొచ్చింది. 'మానవ శరీరం మూడు భాగాలుగా విభజించవచ్చు. తల, మొండెం, కాళ్ళు చేతులు- అన్న వాక్యాలకి సరిపోయింది బాడీ' అనుకున్నాడు.

ఆ పిల్లని చూసిన సావిత్రమ్మకి మాత్రం తమిళనాడు 'పురచ్చితలైవి' గుర్తొచ్చి గుండె గుభేల్‌మంది. చిరునవ్వులు చిందిస్తూ పెండ్లికుమార్తె ప్రత్యేక ఆసనాన్ని అలంకరించింది. క్రీగంట చిట్టిరాజుని చూసి 'పిచ్చిమొద్దు' అనుకుంది ముద్దు ముద్దుగా. మధ్యవర్తికి మాటరాక చేష్టలుడిగి అమ్మాయి వైపు చూస్తూండిపోయాడు. పిల్లకాస్త బొద్దు అంటే ఏదోలే అనుకున్నాడు. ముందుగా పిల్లను చూడకుండా తీసుకొచ్చావే. పీపాలాగున్న ఈ పిల్లకి, ఈ పిచ్చిరాజు ఇంకెన్ని పేర్లు పెడతాడో కదా. ఈ సావిత్రమ్మ ఇంకేమంటుందో ఓరి భగవంతుడా! అంతా నా ఖర్మ. నా ప్రారబ్దం అని లోలోన కుమిలి కుమిలి తలబాదుకున్నాడు. అలా మౌనంగా ఎవరికివారే కూర్చున్నప్పుడు చిట్టిరాజు ముందుగా తేరుకుని మెల్లగా మధ్యవర్తి పక్కన చేరి చెవిలో ''అమ్మాయి నచ్చిందండీ'' అన్నాడు.

కుర్చీ కింద బాంబు పడ్డట్టుగా అదిరిపడి లేచి నుంచున్నాడు. అంతలోనే కళ్ళు బైర్లుకమ్మి తిరిగి దబ్బున కూలబడి ''అలాగా నాయనా శుభం'' అన్నాడు నీర్సంగా.

కొడుకు ఆయన చెవిలో గుసగుసలాడటం, అతను పైకిలేచి దబ్బున కుర్చీలో కూలబడటం చూసి సావిత్రమ్మకి ఏమీ పాలుపోలేదు. 'రివటలా సుకుమారుడయిన చిట్టి ఎక్కడ, ఈ పిల్ల ఎక్కడ?' అనుకుంది. కానీ చిరునవ్వులు చిందించే కొడుకును చూసి దిమ్మెరపోయింది. కాలు మీద కాలేసి, పిల్ల మీదే కన్నేసి అపురూపంగా

చూస్తున్న చిట్టి అంతర్యం అర్థం కాలేదామెకు.

పాత సినిమాల్లో రమ ణారెడ్డిలా ఉన్న మామగారి వంక జాలిగా చూశాడు చిట్టి. కారణం అత్తగారు, వదినగారు, మం దలూ..కాబోయే భార్యా మణీ కూడా ముదిరిన ముల్లంగి దుంపల్లా నిగనిగ లాడుతుంటే ఇతనేమో గడ కర్రలా ఎండిపోయి, గిడస బారిపోయి మొహం పీక్కు పోయి ఉన్నాడు. ఈ ముల్లంగి పిల్లల గురించే అల నలా ఉన్నాడని గ్రహించిన చిట్టి 'పాపం..అయ్యో పాపం..రమణారెడ్డి' అను కున్నాడు జాలిజాలిగా.



''అయ్యా రమణారెడ్డి గారూ..క్షమించండి రమ ణ మూర్తిగారు కదూ..మా చి ట్టిరాజుకి మీ అమ్మాయి బుచ్చిరాజ్యం మహబాగా నచ్చిందిట. మిగతా విష యాలు మాట్లాడు కోండి'' అన్నాడు మధ్యవర్తి

''కలా? నిజమా?'' అ ) బిత్తరపోయి నోట మాట రాక, కనులు సంగ్ర హ, లేచివచ్చి అల్లుడి చెయ్యి పట్టి చిన్నగా నొక్కి ి లేశాడు. ఈ సంఘ టనకు స్పృహ తప్పబోయి క సావిత్రమ్మ నిభా యించుకుంది. చిట్టిరాజు ఒసారి అందరివంకా కలయజూసి కంఠం సవ ంచుకొని కుర్చీలో తిన్నగా కూర్చొని ''మా గారూ..అమ్మాయి, కుటుంబ సభ్యులు..మీ రూ..నాకు బాగా నచ్చారు. మరి మీ అమ్మా యికి నచ్చానో లేదో కనుక్కోండి'' అన్నాడు ఆమె వైపు క్రీగంట చూస్తూ.

''అలాగా బాబూ. చాల సంతోషం. అమ్మా యికెందుకు నచ్చవూ నచ్చు తావు. ఏమ్మా బుచ్చి తల్లీ అవునా కాదా'' అన్నాడ .

నచ్చాడన్నట్టుగా తల స్ప్రి ంగ్ యాక్షన్‌కి ఊగిన ట్టుగా ఊగింది.

''హమ్మయ్య ' న చ్చానుగా. ఇహ లలలా..లలలా..'' అని సం బరపడ్డాడు.

వాతావరణం తేలికపడి మరదలుపిల్ల మంకీ లాగా నవ్వి చప్పట్లు కొట్టిం .

''కానీ..ఒక షరతు'' చిట్టిరాజు మాటకి అంతా నిశ్శబ్దమైపోయింది.

''నాకు మీరు కట్నమేమీ ఇవ్వకూడదు''

''హహ్హహ..మరిదిగారూ ఇదీ ఒక షరతేనా'' అంది వదినగారు.

ఎం.ఎల్.సూర్యకాంతం

'అసలు ఇతనికి మెదడుందా? లేదా? పేర వేసిన రెండు లక్షల రూపాయలు చెయ్యాలి? పోనీలే- పెద్దల్లుడు ఎప్పటి నుం అప్పు అడుగుతున్నాడు ఇవ్వచ్చు. చిన్నల్లుడికి లక్ష ఎక్కువ ఇవ్వచ్చు' అని ఆలోచిస్తోంది

యర్ జయలలిత.

ఇంతలో మరో బాంబు పేల్చాడు చిట్టి.

''నేను మనుగుడుపులకి మూడు రోజులు కాదు, మూడు నెలలు ఉండానిక్కడ. దానికి మీరు ఒప్పుకోవాలి.''

''అంతే కదా నాయనా. మూడు సంవత్సరా లున్నా బాధపడను'' అన్నాడు రమణమూర్తి.

''అంతే కాదు ఆ మూడు నెలలూ నేను చెప్పి నట్టే ఇంట్లోని వాళ్ళంతా వినాలి. తినాలి. త్రాగాలి. అందుకు మీకిష్టమైతేనే ఈ పె(ళ్ళి) జరుగుతుంది'' అన్నాడు గంభీరంగా.



వీడికి నిజంగానే పిచ్చెక్కిందని తల్లి బుర్ర ...క్కుంది. మధ్యవర్తి మాత్రం నిమిత్తమాత్రుడిలా చేష్టలుడిగి చూస్తున్నాడు.

ఈ షరతుకి రమణారెడ్డి సీనియర్ జయలలిత వంక చూశాడు. దానిక్కారణం ఆ ఇంటికి ఇప్పుడామెయే సామ్రాజ్ఞి కనుక. మూడు నెలలు అల్లుడి ఇష్టానుసారం నడుచుకుంటుందా? అన్న సందేహం.

ఆమె రెండు నిమిషాలు దీర్ఘంగా ఆలోచించింది. మూడు నెలలే కదా. ఓర్చుకుందాం. అతని మాట ప్రకారం వింటే రెండు లక్షల కట్నం డబ్బులు మిగులుతాయి. పిల్ల ఒక ఇంటిదౌతుంది' అని ఆలోచించింది.

''సరే బాబూ మూడు నెలలూ నీ ఇష్ట ప్రకారమే వింటాం. ఆపైన నీమాట వినాల్సిన అవసరం మాకేమాత్రం వుండదు. మా బుచ్చితల్లి ఇష్టపడింది కదాని ఈ షరతుకి ఒప్పుకుంటున్నా'' అంది.

★★★

## బాబు ఆశ

హైదరాబాద్ సౌందర్యాన్ని, సంస్కృతిని ముంబాయి నగర వీధుల్లో విజయ కేతనంలా ఎగురవేసిన బాబు ఇప్పుడు హిట్ చిత్రాలకి కేరాఫ్ ఎడ్రస్. వర్షం కురుస్తున్నప్పుడు ఇలాటి చాయ్ తాగుతూ కవితల పుస్తకం చదవడం, అస్తమిస్తున్న సూర్యుడిని చూస్తూ మంచి విషయాల చర్చతో కాలక్షేపం చేయడం హాబీలు అంటుంది బాబు. అంతర్జాతీయంగా తను మంచి నటి అనిపించుకోవాలని ఆశగా వుందంటుంది బాబు.

-మానస

పెళ్ళికి వచ్చిన పెద్దలూ, స్నేహితులూ, చిట్టిరాజుకి మతి భ్రమించిందనే అనుకున్నారు. కానీ అతని కళ్ళలో చెప్పలేనంత ఆనందం. అది ఒక పరిశోధకుడికి స్పెసిమెన్ దొరికిన ఆనందం లాంటిది. పెళ్ళయిన మూడో రోజునే తన ప్రయోగశాలలో (అత్తవారింట్లో) అడుగుపెట్టాడు చిట్కాల చిట్టిరాజు.

పూలపాన్పు వదిలి గది మధ్యగా పరిచిన పల్చని దుప్పటి వంక, భర్తవంకా వెర్రిచూపులు చూసింది బుచ్చితల్లి. ''చూడు బుజ్జీ ఆ పరుపు అంటే నాకు ఎలర్జీ. మనం క్రిందనే పడుకుందాం'' అన్నాడు.

సరేనానక తప్పలేదామెకు.

ఉదయాన్నే గదిలో నుండి ముక్కుతూ మూలుగుతూ వచ్చిన బుచ్చిని చూసి తల్లి ముసిముసిగా నవ్వింది. ''అల్లుడు అల్లరివాడే కదమ్మా'' అంది.

''నా బొంద అల్లరి. కటిక నేలమీద నిద్ర పట్టలేదే అమ్మా. ఒళ్ళంతా ఒకటే నొప్పులే. హమ్మో..వా..అమ్మా నేనింక అతని ... పోను..పోను'' అంది గారంగా.

''అదేం ఖర్మే తల్లీ నా చిన్ని తల్లీ.. క్రింద ఎందుకు పడుకున్నావే'' అంది హాశ్చర్యపోతూ.

''మరి అతనికి పరుపుపడదుట కదే''

''అయితే నువ్వు పరుపుపై పడుకోలేకపోయావా?'' అంది కోపంగా.

''అతని షరతులు మర్చిపోయావా అమ్మా!''

చిట్టిరాజు టిఫిన్ కోసం డైనింగ్ హాలుకొచ్చాడు. డిష్‌లలో అన్నీ అమర్చి ఉన్నాయి. ఉప్మా, పెసరట్లు, దోసె, ఇడ్లీ, రెండు రకాల చట్నీలు. అప్పటికే వదినగారు లచ్చిరాజ్యం, మరదలు అప్పిరాజ్యం, అత్తగారు ఒకవైపు కూర్చుని ఉన్నారు. కంచాలంత ప్లేటుల్లో ఎవరిక్కావలసినవి వాళ్ళే పెట్టుకొని తింటున్నారు. వంట మనిషి తాయారమ్మ వేడి వేడిగా ఉల్లి దోసెలు అందిస్తోంది. వాళ్ళ తిండి చూసిన చిట్టిరాజుకి సీమమిరపకాయ కొరికితే ఎలా ఉంటుందో అలా నషాళానికంటింది.

''అత్తగారూ..ఈ ఐటమ్స్ ఎవరినడిగి చేశారూ?''

గుండె గుభేల్‌మంది ఆవిడకి.

''మర్చిపోయాను బాబూ. ఈ పూటకి తిను నాయనా. రేపటి నుండీ..''

''కాదు సాయంత్రం నుంచీ''

''అలాగే బాబూ..'' అంది పైకి లేచి అతనికి ఇడ్లీ వేస్తూ.

వారంలోగా ఇంటి పరిస్థితులన్నీ మారిపోయాయి. పని మనిషి, వంట మనిషి, బజారు పన్లు చూసే నౌకరు, ఏమొచ్చిందోగానీ, కూడబలుక్కున్నట్టు ఒకేసారి మానేశారేమిటి? ఇది వాళ్ళకి అంతుచిక్కని ప్రశ్న.

తిండి కుదరక అత్తారింటి నుంచీ అలిగి వచ్చేసిన వదినగారూ, అత్తగారు, భార్య బుచ్చిరాజ్యం, మరదలుపిల్లా ఇంటి పనీ..వంట పనీ చేస్తూ సతమతమౌతుంటే, మామగారితో బాతాఖానీ కొడుతూ, చిన్న చిన్న చిట్కాలు చెప్తూ వాళ్ళని పర్యవేక్షిస్తున్నాడు చిట్టి. ''టిఫిన్ల కోసం పెద్ద శ్రమ పడొద్దు అత్తయ్యా..కాసిన్ని శనగలూ, పెసలూ నానబెట్టండి చాలు'' అంటున్నాడు. 'నిమ్మరసం నారింజరసం చాలు' అంటున్నాడు. పాలు, బోర్నవిటా, ఇన్‌స్టంట్ కాఫీలు నిషేధం. భోజనంలోకి ఉడికించిన కాయగూర లేక ఆకుకూర, సాంబారు, గడ్డపెరుగూ లేదు..వేపుళ్ళు లేవు, అప్పడాలూ వడియాలూ లేవు. ఏ ఆధరువులూ లేని అనామకపు తిండి. ఇదెక్కడి ఖర్మరా దేవుడా అని ముక్కోటి దేవతలకు మొక్కుకుంటుండగా

తనకి మామగారికి మాత్రం ప్షల్‌గా చేయిస్తున్నాడు. ఒప్పుకున్న షరతు ారం అతన్నేమన లేక, తినబుద్ధి కాకున్నా చీ ంగులు నోట్లోనే నొక్కుకుని కుమిలిపోతున్నా ఆ అలనావ ులు.

ఆరోజు ఏమయ్యిందో ిటో గుండెలు చెదిరేలా..మోటార్ పోయింది. నీళ్ళ టాంకు నుండి నీటి చుక్క రాలలేదు.

గత్యంతరంలేక లోన తిట్ట కున్నా పైకి నవ్వు పులుముకొని అల్లుడిగారితో- ''నాయనా.. మోటరు పోతే ఎలా. హమ్మో. మెకానిక్‌ని తీస్కు రాబాబూ'' అంది ఆప్యాయం అత్తగారు.

''ఇప్పుడంత అర్జంటుగా ాగుచేయించాలా అత్తయ్యా! బోర్‌వెల్ ఉంది. య్యి ఉంది. బకెట్‌తో తోడుకుందాంలెండి'' న్నాడు తాపీగా. మరిక తిరుగులేని ఆజ్ఞ అని వె క్క తిరిగింది.

మావగారూ, అల్లుడూ ూతి గట్టుపై కూర్చుని చెరొక నాలుగు బకెట్ ్లా తోడించుకుని స్నానం చేశారు. చెమటలు కక్ ుతూ, ఆయాస పడుతూ నీళ్ళు తోడే భార్యనీ, కూతుర్నీ రమణ మూర్తి ఆనందంగా చూస్తుంటే చిట్టిరాజు ముసి ముసిగా నవ్వుకుంటున్నారు.

''ఈ మనిషికి ఇంతలో ఏ య్యింది? అల్లుడిని చూసి రెచ్చిపోయి, అత తో కుమ్మక్కయి కులాసా చేస్తున్నాడు. హు ఎంతకాలమో చూస్తాను'' అనుకుంది అత్తగా కసిగా. బిగించిన చీరకొంగు చూసి బిర్రబిగిసి యాడు రమణా రెడ్డి. 'తర్వాత నా గతేమిటో. నారాయణ' అని వాపోయాడు లోలోన.

ఇటు పని అటు సరైన తి డి లేకపోవడం 'ఓరి నాయనో..ఏ జన్మలో చే న పాపమో. ఇలాంటి షరతుల అల్లుడు దొ కాడని' గిల గిలలాడుతూ వెల వెల బోతున్ వేళ.

ఆరోజు వేసవిలో చిరుజల్లు ా, చిట్టిరాజు భార్యని పిలిచి- ''బుచ్చి ల్లీ..ఈ సాయంత్రం మనందరం ెమా కెళ్దాం'' అన్నాడు విలాసంగా.

''అందరూ ఎందుకండీ.. నిద్దర మైతే బాగుంటుంది కదా'' స బరపడి పోతూ అంది.

''ఆహా! అలా కుదర్దంతే, అందరం కల్సి వెళ్ళాల్సిందే'' అనేసరికి ప్రపో ల్ విన్న వదిన గారూ, మరదలూ అతని ంచి బుద్ధికి మూర్ఛపోయారు. త్వరగా తేరుకుని నాలుగింటికే తయారయి కు ర్చున్నా రంతా. చిట్టిరాజు తెచ్చే టాక్సీ ోసం ఎదురు చూస్తుంటే ''ర రండి'' అన్నాడు.

యటికొచ్చి చూస్తే అక్కడేం లేదు.

''మనం ఎలా వెళ్ళాలి బావగారూ'' అంది అచ్చి తల్లి.

''కాలినడకేనమ్మా. ఇదిగో టిక్కెట్స్ తెచ్చేశా కదా. మెల్లగా వెళ్ళొచ్చులే'' అన్నాడు తాపీగా.

''హమ్మో'' చటుక్కున కూలబడ్డారు.

''వద్దులే బావా..ఈ సినిమాలు అసలేం బాగ్వు కూడా. నువ్వూ అక్కా వెళ్ళండి'' అంది.

''హమ్మమ్మా..నేను వెళ్దామంటే వెళ్ళాల్సిందే కదా. అంత మర్చిపోతుంటే ఎలా'' అంటూ గేటు బయటికి నడుస్తుం ే..మళ్ళీ షరతు గుర్ చ్చి గుండె లటుక్కుమనగా దీనవదనాలతో అనుసరించారు.

ాలుకు ర్బీల పడు కుని పక్క తల తిప్పి నవ్వు

కుంటున్న భర్తను చూసి తిట్టినతిట్టు తిట్ట కుండా మనసులో దుమ్మెత్తిపోసింది అత్తగారు. గున్న ఏనుగుల్లా ఆయాసపడ్తూ నడుస్తున్న ఆ నలుగుర్నీ జనం వింతగా చూస్తుంటే వీళ్ళకి చాలా సిగ్గుగా అనిపించింది. ఇలా రోడ్డుపై ఎప్పుడూ నడవలేదు. ఎంచక్కా ఆటోనో, టాక్సీనో ఎక్కేసేవారు. సిన్మా చూసి తిరిగి నడి వచ్చేసరికి రాత్రి పదకొండయింది.

తెల్లవారురఝామున నాలుగు గంట స్ట్రాంగా మోగుతున్న అలారం మోతకి ఉ పడి లేచారంతా. గుండెలు లబ్‌డబ్ మని కాక ఢ ఢం అని కొట్టుకుంటున్నాయి. పది నిముషాల్

## థ్రిల్లంటే అదే!

**మజామజా అందాల దియా మీర్జా తన అందచందాల్ని చూపిం చడంలో ఎలాంటి సంకోచాలు వెల్లడించడంలేదు. తన మనసుకి నచ్చిన మగాడితో శీతాకాలం తెల్లవారుజాము నాలుగు గంటలకు, ఆ పొగమంచులో... ఐస్‌క్రీమ్ తింటూ నడుంమీద చేతులేసు కుని, అసలు అలా నడుస్తున్నామన్న విషయం కూడా మరచిపోయి నడిస్తే... ఎంత థ్రిల్‌గా వుంటుందో? అంటుంది.**

-మానస



గేటు దగ్గరకొచ్చారు. అప్పటికే మామా, అల్లుడూ ఖుషీగా కబుర్లు చెప్పుకుంటూ వాకింగ్ రెడీగా ఉన్నారు. సాఫీగా పెద్ద పెద్ద అంగలేసు వాళ్ళు నడుస్తుంటే వీళ్ళు పరుగో..న అర్థంకాని స్టయిల్లో పడుతూ, లేస్తూ నడుస్తూ, ఛస్తూ ఆపై వాళ్ళిద్దర్నీ కుంటూ వెనకే వస్తున్నారు. ఇలాగే రోజులు గడిచిపోయాయి.

ఒకరోజు అచ్చిరాజ్యం తల్లిదెంత ''అమ్మా..నేను మా అత్తారింటికి పో ఈ బాధలు, నరకం నేను పడలేనే. నీ ల్లుడి కన్నా వాళ్ళే బెటరే. నాకు రోజూ చికె కర్రీ, మటన్ కర్రీ లేదని నేనే వచ్చేశా వాళ్ళు ఇలాంటి హింసలు పెట్టలే అమ్మా. ఇక్కడ మటన్ కర్రీస్ లేకపో పోనీ. సరైన టిఫిన్ కూడా లేదే. లస్సీ ఐస్ క్రీంలు లేవే. నన్ను పంపవే అమ్మా. పుణ్యం ఉంటుంది'' అని దీనంగా వేడుకొంది.

ఇంతా విని నిట్టూర్పువిడిచి వేదాంత శూన్యంలోకి చూస్తూ ''మీ మరిదిగారిని గమ్మా. ఇప్పుడాయనదే కదా పెత్తనం'' నీర్సంగా. అంతే దబ్బున కింద డింది అచ్చిఅల్లి.

మూలిగే నక్కపై తాటి యలు ధభీధభీ పడినట్లుగా వాషింగ్‌మెషీన్, గ్రైండరూ,

అన్నీ ఒకేసారి పాడయి వచ్చాయి.

ఈ ఇంటికేమొచ్చిందోనని దిగాలుపడిపోయారంతా. వైర్లు తప్పించిన సంగతి వాళ్ళకేం తెల్సు పాపం.

నూతిలో నీళ్ళు తోడి బట్టలుతకడం, డాబా పైకెక్కి ఆరబెట్టడం ఓరినాయనా..ఎంత ఖర్మ.. ''అమ్మో..ఇలాంటి పనులు మాతో ఎప్పుడైనా చేయించావా'' అని బేర్‌మన్నారు ముగ్గురు కుమార్తెలు.

''ఏమే చెల్లీ..పుట్టింట్లో కన్నవాళ్ళ ఎదురుగానే ఇన్ని బాధలు పెట్టే నీ శాడిస్టు మగడు అక్కడెలా వేపుకుతింటాడో కదా. నీవెంత దురదృష్టవంతురాలివే చెల్లీ'' అని వాపోయింది.

''సగం రోజులు గడిచాయి కదమ్మ. అలా గుండె బేజారై బెంబేలుపడకండే తల్లీ' అని పిల్లలకి ధైర్యం చెప్పింది.

ఇంతలో పెద్దల్లుడు వచ్చాడు. వీళ్ళు తమ శాల్తీలేనా లేక బంధువులా అని పట్టిపట్టి చూస్తుంటే భార్య వచ్చి కౌగలించుకొని బావురుమంది. 'ఏదైనా రక్తపిశాచంగానీ వీళ్ళను పీడించిందా?' అని ఆశ్చర్యపోయాడు సన్నబడ్డ ఆ శాల్తీలను చూసి. ఇంకో వింత ఏమిటంటే ఎప్పుడూ దేభ్యం మొహంతో ఉండే మామగారు నున్నగా నిగనిగలాడుతూ ఉల్లాసంగా చిన్నల్లుడితో బాతాఖానీ కొడుతున్నాడు.

తోడల్లుడి షరతు, అక్కడ పనుల పరిమిత వంటకాలు చూసి సంగతి గ్రహించి చిట్టిరాజుని ఎంతో మెచ్చుకున్నాడు. ''తమ్ముడూ..నిన్ను అందరూ చిట్కాల చిట్టిరాజని ఎగతాళి చేస్తే ఏమో అనుకున్నాను. నీ చిట్కాలను ఇలాగే కొనసాగించు. నా కొంప కూడా చక్కబడుతుంది'' అని సంతోషించాడు. ఇంతలో లచ్చిరాజ్యం వచ్చి ''ఏమండీ..మన ఊరు రేపే వెళ్ళిపోదాం'' అంది హడావుడిగా.

''అదెలా కుదురుతుంది రాజ్యం. ఇంకో రెండు నెలలు నువ్విక్కడే ఉండాలి. నాకు కంపెనీ తరఫున ట్రైనింగు ఉంది. అది పూర్తయ్యాక తీసుకెళ్తానుగా'' అన్నాడు.

'ఇదేం ప్రారబ్దంరా దేవుడా! చిక్కి సగమయ్యానని కంగారుపడి తీస్కుపోతాడనుకుంటే నిమ్మకు నీరెత్తినట్టు నిశ్చింతగా ఉన్నాడు. ఇంకా రెండు నెలలే హమ్మో' అని కూలబడింది.

అతడున్న రెండు రోజులూ తోడల్లుడితో మామగారితో ఖుషీగా, హుషారుగా గడిపేసి వెళ్ళిపోయాడు.

ఆరోజు చిట్టిరాజు మరో బాంబు పేల్చాడు. ఇంటి ముందు వెనక తోట పెంచడం తనకెంతో ఇష్టమని. పూల మొక్కలు, కూరగాయల విత్తనాలు తెస్తాను అనీ అన్నాడు. అంటే పెరడంతా శుభ్రం చేసి ఉంచాలన్న ఆజ్ఞ అది.

అంతే..మర్నాడు సకుటుంబ పరివారంగా చిన్న కత్తులు, గొబ్బములతో తయారయ్యారు. పెరడంతా శుభ్రం చేశారు. చిట్టిరాజు తెచ్చిన రకరకాల పూల మొక్కలు ఇంటిముందు పాతారు. వెనక అంతా పాదులు, ఆకుకూరలు, కాయగూరలు వేశారు.

ఈ తప్పనిసరి పరిస్థితులు తప్పేదెన్నడో అని మదనపడుతూనే ఉన్నారు. రహస్యంగా వంట మనిషికీ, పని మనిషికీ కబురంపారు. వాళ్ళు ఇంతలో రాబోమని ఈ నెలంతా సెలవేనని చెప్పారు.

కనీసం ఎలక్ట్రానిక్ పరికరాలన్నా బాగు చేయించుదామంటే నౌకరు లేడు. గూర్ఖాలాగ అల్లుడు గుమ్మం వదలడు. మామగారు అయస్కాంతం లాగ అల్లుడికి అటాచ్ అయిపోయె. అందుకే పని మనుషుల పైన యంత్రాల పైన పూర్తిగా ఆశ వదులుకున్నారు.

★★★

మూడవ నెల ముగింపుకొస్తున్నది. అయితే ఆ విషయం అంతగా గుర్తులేదెవరికీ. తమతమ దినచర్యలో స్వతహాగానే అంతా లీనమైపోతున్నారు. పెరట్లోని ఆకుకూరలన్నీ తయారయ్యాయి. పూల మొక్కలు కళకళలాడుతూ తలలూపుతున్నాయి.

ఉదయమే లేచి వాకింగ్ వెళ్ళి వచ్చాక మొక్కలకు కుదుళ్ళు తవ్వుతున్న బుచ్చితల్లిని చూసి చిట్టిరాజు ఇంతలికొచ్చాడు.

''రాజ్యం ఇంత అర్జంటుగా తోటపనికొచ్చావేం? టిఫిన్ తిన్నాక చెయ్యవచ్చు కదా'' అన్నాడు ప్రేమగా. సన్నసన్నగా, సందెడైన ఆమె ఇప్పుడు ముద్దొస్తున్నది.

''ఏ టిఫినూ..ఆ పచ్చిగింజలా'' అని చురుగ్గా చూసి మూతి మూడు వంకర్లు తిప్పుతూ అప్పటికే జాడించి ఉంచిన బట్టల బకెట్ తీస్కుని టప టపా డాబా మెట్లెక్కుతున్న భార్యవైపు ఆశ్చర్యంగా, మురిపెంగా చూశాడు. ఇదివరలో రెండు మెట్లెక్కి ఆయాసపడుతూ ఆగేది. ఇప్పుడు చలాకీగా ఎక్కుతుంటే వింతకాదా మరి! ఇంట్లో వాళ్ళంతా చాలామటుకు బరువు తగ్గి మామూలు మనుషుల్లో కలిశారు.

అత్తగారికి బీపీ, షుగరు నార్మల్‌కొచ్చినట్టు చెకప్‌లో తేలింది.

మామగారు బొద్దుగా, ముద్దుగా అయ్యారు.

వదినగారు..బుచ్చితల్లి, అచ్చితల్లి ఈమధ్య అస్తమానూ అద్దం ముందు నిలబడి తమలో వచ్చిన నాజూకుతనానికి మురిసిపోతూ, మెరుగులు దిద్దుకుంటున్నారు. ఈ మార్పు మనసుకూ, శరీరానికీ కూడా ఏదో హాయినివ్వడం గమనించారు. చిట్టిరాజు షరతుల వెనకగల ఉద్దేశ్యం గ్రహించి తమ అవివేకానికి, సోమరితనానికి, పరిమితంలేని తిండికి సిగ్గుపడ్డారు. ఎప్పుడూ ఈ పద్ధతిలో ఉంటే అందరిలాగే తామూ ఆత్మనూన్యత లేకుండా హాయిగా తిరగవచ్చని తెలుసుకున్నారు.

చిట్టిరాజు తెలివిగా తమ ఇంటి వాళ్ళ పద్ధతులు, జీవనశైలి మార్చడం రమణమూర్తికి ఆనందాన్నిచ్చింది. ఇప్పుడు వాళ్ళు పనివాళ్ళను, యంత్రాలను మర్చిపోయారు. ఆరోజు గడువు పూర్తయిన సందర్భంగా చిట్టిరాజు ప్రత్యేకంగా విందు చేయించాడు. భోజనాల బల్లదగ్గర తను విధించిన షరతులకు క్షమించాల్సిందిగా అందరినీ అర్థించాడు.

అడ్డూఅదుపూ లేని తిండీ, క్రమశిక్షణ లేని శరీరం ఎంత అనర్థదాయకమో చెప్పి మర్నాడే బుచ్చిరాజ్యాన్ని ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోమన్నాడు. వెళ్తున్న అల్లుడి చేతిలో రెండు లక్షలున్న బ్యాగు చేతిలో పెట్టింది అత్తగారు.

''నాకు కట్నం వద్దని ముందే చెప్పలేదా..తీసుకోనంతే'' అన్నాడు.

''మా బుచ్చిరాజ్యం పేర బ్యాంకులో వెయ్యినాయనా. ఆడపిల్ల సొమ్ము మాకెందుకూ'' అందావిడ ప్రేమగా.

కొడుకు వెనకే ఆటోదిగిన కోడల్ని చూసి ఆశ్చర్యపోయింది సావిత్రమ్మ. ఆరోజు భర్త సందిట్లో సన్నసన్నగా ఒదిగిపోయింది బుచ్చితల్లి.

*

